# బొగ్గు ఉత్పత్తిలో గత రికార్డు అధిగమించాలి

- ఇప్పటివరకు 11.37 లక్షల టన్నులు అధికంగా ఉత్పత్తి
- నాణ్యమైన బొగ్గును రవాణా చేయవలసిన బాధ్యత మనందరిపై ఉంది
- కొత్తగూడెం ఏరియాలో అత్యధిక బొగ్గు రవాణా జె.వి.ఆర్ సి.హెచ్.పి నుంచే..
- కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు
- జె.వి.ఆర్ సి.హెచ్.పిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం



**కొత్తగూడెం, ఫిబ్రవరి09(కెరటం ప్రతినిధి)**

బొగ్గు ఉత్పత్తిలో గత రికార్డును అధిగమించాలని, ఇప్పటివరకు 11.37 లక్షల టన్నులు అధికంగా ఉత్పత్తి సాధించామని, నాణ్యమైన బొగ్గును రవాణా చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని, కొత్తగూడెం ఏరియాలో అత్యధిక బొగ్గు రవాణా జె.వి.ఆర్ సి.హెచ్.పి నుంచే ఉత్పత్తి జరిగిందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అన్నారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని జె.వి.ఆర్ సి.హెచ్.పి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం కొత్తగూడెం ఏరియా నందు జరుపుకుంటున్నట్లుగా అందులో భాగంగా జె.వి.ఆర్ సి.హెచ్.పి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, జె.వి.ఆర్ సి.హెచ్.పి స్థాపించిన నుండి బొగ్గు రవాణా అత్యధికంగా కొత్తగూడెం ఏరియా నుండి చేస్తున్నామని తెలియజేశారు. అలాగే గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే బొగ్గు ఉత్పత్తి ఇప్పటి వరకు 11.37 లక్షల టన్నులు అధికంగా తీశామని, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే బొగ్గు రవాణా 20.74 లక్షల టన్నులు అధికంగా చేసామని, ఇదే విధంగా రవాణా చేసినట్లయితే గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన రికార్డు (135.07)ను అధిగమిస్తామని తెలిపారు. అలాగే ఈ బొగ్గు రవాణా రేకుల ద్వారా తెలిపినట్లైతే గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇప్పటివరకు 475 రేకుల బొగ్గు రవాణా అదనంగా చేశామని, ఇలాగే రవాణా కొనసాగించినట్లయితే గత సంవత్సరంలో నెలకొల్పినటువంటి రికార్డ్ అయిన (2702) రేకుల బొగ్గు రవాణాను అధిగమిస్తామని తెలిపారు. బొగ్గు వినియోగత పెరిగినందువలన నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేయవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని, అలాగే సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని, అందువలన అందరం నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుట కొరకు సమిష్టి కృషిగా పనిచేసి సంస్థను ముందుకు తీసుకుపోదామన్నారు. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ గారు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ ఓ టు జిఎం జీవీ.కోటిరెడ్డి, ఎజిఎం (ఈ అండ్ ఎం) వి.దుర్గా ప్రసాద్, ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవరావు, డిజిఎం జే.వి.ఆర్ సి.హెచ్.పి కే. సోమశేఖర రావు, సీనియర్ పి.ఓ కే.దేవదాస్, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎండి రజాక్ నియామక పత్రం కొత్తగూడెం ఏరియా జీఎంకు అందజేత

**కొత్తగూడెం, ఫిబ్రవరి09(కెరటం ప్రతినిధి)**

ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియాకు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన ఎండి రజాక్‌ను ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, ఆల్బర్ట్, కలిసి కొత్తగా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన ఎం.డి రజాక్ నియామక పత్రాన్ని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజుకు శుక్రవారం అందజేశారు. అందుకు జి.ఎం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అలాగే వి.కె ఓ.సి మైన్ త్వరగా వచ్చే విధంగా కృషి చేయాలని, కొత్తగూడెం ఏరియాలో ఐఎన్టియుసి బలోపేతానికి, కొత్తగూడెం ఏరియా కార్మిక సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేయాలని, ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రజాక్ ఆల్ ఇండియా ఐఎన్టియుసి ప్రెసి డెంట్ డా.జి.సంజీవరెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి, జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్‌కు కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులందరికీ వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఐఎన్‌టియూసి రీజియన్ జనరల్ బాడీ సమావేశం విజయవంతం

**ఐఎన్‌టియూసి కొత్తగూడెం ఏరియాు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి09(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఐఎన్‌టియూసి ఆఫీస్ నందు జరిగిన ఐఎన్‌టియూసి కొత్తగూడెం రీజియన్ జనరల్ బాడీ సమావేశం విజయవంతం కావడం పట్ల ఐఎన్‌టియూసి కొత్తగూడెం ఏరియాు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ధన్యవాదాలు తెలియజేశారు. సత్తుపల్లి జే.వి.ఆర్.ఓ.సి.పి, కిష్టారం ఓ.సి.పి, సి.హెచ్.పి, పి.వి.కే 5- షాఫ్ట్, జీ.కే.ఓ.సి.పి, ఆర్.సి.హెచ్.పి, ఏరియా వర్క్ షాప్, సివిల్, ఎస్.ఎన్.పి సి, జి.ఎం ఆఫీస్, ఏరియా స్టోర్స్, రెస్క్యూ, తదితర డిపార్ట్మెంట్స్‌ల నుండి వచ్చిన ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కొత్తగూడెం రీజన్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.




